విలేఖరులు కావలెను

ప్రజాపక్షమే లక్ష్యంగా సీనియర్ జర్నలిస్టు మేడే శాంతికుమార్ సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెలువడుతున్న ధర్మఘంట తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మండల విలేఖరులు కావలెను. ఆసక్తి గల వారు తమ బయోడేటాను ఈక్రింది చిరునామాకు పంపించగలరు..

స్ఫూర్తి పబ్లికేషన్స్, నెం: 7-8-94/2, శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్డు, నల్లగొండ-508001. ఫోన్ నెం: 9885826108.
E-mail: shanthimama@gmail.com

ప్రజల కోసం - ప్రకృతి కోసం - సామాన్యుని గొంతుగా - సామాజిక సమరంగా స్ఫూర్తి పబ్లికేషన్స్ వారి

# ధర్మఘంట

తెలుగు జాతీయ దిన పత్రిక

TELTEL/2012/47103

సంపుటి : 12 సంచిక :88 నల్గొండ | శనివారం 21-06-2025 ఎడిటర్ : మేడే శాంతికుమార్ | పేజీలు : 4 | వెల : రూ.1/-

## రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో




హైదరాబాద్,జూన్20: పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

## విశాఖ తీరంలో యోగోత్సవం...



విశాఖపట్టణం,జూన్20: ఈ నెల 21న విశాఖ వేదికగా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణకు రంగం సిద్దం అయ్యింది. ప్రధాని మోడీ ఈ వేడుకలకు హాజరు కానుండడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. దాదాపు 5 లక్షల మందితో గిన్నిస్‌బుక్ రికార్డు నెలకొల్పేలా ఏర్పాట్లు చేశారు. అందుకే అంతర్జాతీయ యోగా సందర్భంగా ప్రభుత్వం విపరీత ప్రచారం చేస్తోంది. 26 కిలోమీటర్ల మేర సాగే ఈ వేడుకలకు సుమారు ఎనిమిది వేల బస్సుల్లో జన సమీకరణకు పూనుకుంటోంది. ఇప్పటికే ఈ యోగాంధ్ర కోసం విశాఖ సాగర తీరం మెత్తాన్ని భద్రతా కారణాల రీత్యా మూసివేశారు. అత్యంత అట్టహాసం, ఆర్భాటంతో యోగా డేను నిర్వహించి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. టిడిపి, బిజెపి, జనసేన రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది తర్వాత యోగా పేరుతో విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ భారీ యోగా డేకు భారీగా ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరం మీదుగా ప్రయాణాలు సాగించాలనుకునేవారు, రోజువారీ పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే కార్మికులు చాలా మంది తమ ప్రయాణాలను గురువారం మానుకున్నారు. శనివారం ఐదు లక్షల మంది నగరానికి ఒకేసారి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఊహించుకుంటేనే భయంగా ఉందని అంటున్నారు. విఐపిలు ఆశీనులయ్యే కాళీమాత టెంపుల్ నుంచి పార్క్ హోటల్ వరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. జనం యోగా చేసే ప్రాంతాల్లో టాయిలెట్లు, మంచినీరు, ఆహార ఏర్పాట్లను చేశారు. యోగాంధ్ర పేరుతో ఏర్పాట్లు, పది వేల మందితో పోలీస్ బలగాల మోహరింపు తదితరాలతో పరిపాలన అంతా సాగర తీరానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం చేసింది. ట్రాఫిక్ డైవర్షన్ చేసి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఐఎన్ఎస్ డేగాకు చేరుకోనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాయంత్రం ఆరు గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. తూర్పునౌకాదళం గెస్ట్‌హౌస్‌లో ప్రధాని బస చేస్తారు. 21న ఉదయం 6.25 గంటలకు ప్రధానిని చంద్రబాబు రిసీవ్ చేసుకుంటారు. ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకూ బీచ్‌రోడ్డులో జరిగే యోగా డే వేడుకల్లో అంతా పాల్గొంటారు. విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు యోగా వాక్‌థాన్ నిర్వహించారు. ఇందులో మంత్రులు డోలా వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. విశాఖ వేదికగా ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని మంత్రులు కోరారు. స్పెషల్ సిఎస్ ఎమ్.టి.కృష్ణబాబు మాట్లాడుతూ.. మూడు దశల్లో యోగాపై పోటీలు నిర్వహించామని, 25 లక్షల మందికి సర్టిఫికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 126 మంది విజేతలుగా నిలిచారని, వారంతా ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు ప్రధాన వేదికలో యోగాసనాలు వేస్తారని పేర్కొన్నారు.

## సినిమా డైలాగులు హాలు వరకే బాగుంటాయి



అమరావతి,జూన్20: అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడే వారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ సినిమా డైలాగుల చెబుతూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పవన్ స్పందించారు. 'సినిమాలో చెప్పే డైలాగ్‌లు సినిమా హాల్ వరకే బాగుంటాయి. వాటిని అనుసరిస్తామంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందే. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాల్సిందే. దీనిపై పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు. రౌడీషీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తాం. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయాలి. కట్టడి చేయకపోగా సమర్థించేలా మాట్లాడేవారి నేర ఆలోచనను ప్రజలంతా గమనించాలని పవన్ అన్నారు. . అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోవద్దని పవన్ కల్యాణ్ తెలిపారు. వైఎస్ జగన్ పల్నాడు జిల్లా, సత్తెపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. పవన్ కళ్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుండా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పవన్ ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## కెసిఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీష్




హైదరాబాద్,జూన్20: బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.

## సిద్దిపేటలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్



సిద్దిపేట జిల్లా: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వా మి.(శుక్రవారం) సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని తెలిపారు మంత్రి వివేక్ వెంకటస్వామి. తమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరిం చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టి ందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకట స్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల ని ర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హా మీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. గృహజ్యోతి కింద 79 వే ల మంది లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వా మి. పేదలకు రేషన్‌కార్డ్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివే క్ వెంకటస్వామి అన్నారు. ఆరు వందల గజాల స్థలంలో ప్రతి ని రుపేద ఇ ం డ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య, వైద్యం, ఇండ్లు, రైతాంగా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 60 0 గజాల కంటే ఎక్కువ ఇంటి నిర్మాణం ఉండేలా లబ్ధిదారులు చూసుకోవాలని అన్నారు.

## దేశాభివృద్ధికి బీహారే కీలకం.. మెగా ప్రాజెక్టులు ప్రారంభించిన మోడీ



పాట్నా:దేశాభివృద్ధికి బీహారే కీలకమన ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం మోడీ బీహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కోట్లాది రూపాయల ప్రాజెక్టలను ప్రారంభించారు. ప్రధాని మోడీ గత ఐదు నెలల్లో బీహార్‌లో పర్యటించడం ఇది ఐదోసారి. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్‌పై మోడీ ఫోకస్ పెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్, ఆర్జేడీపై విమర్శలు గుప్పించారు. అధికార కోసం ఆరాటపడేవారు.. తమ సొంత కుటుంబాలను ప్రోత్సహించడంపైనే దృష్టి పెడతారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో దోచుకునే పార్టీలకు ఓట్లు వేయొద్దని ప్రజలను కోరారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్సే కారణం అన్నారు. దీనికి దళితులు, వెనుకబడిన వర్గాలే.. ఇందుకు అతి పెద్ద బాధితులని చెప్పుకొచ్చారు. ఇక అంబేద్కర్‌ను అవమానించిన వారిని బీహార్ ప్రజలు ఎప్పటికీ క్షమించరని లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మోడీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్-ఆర్జేడీ కూటమి బీహార్ వ్యతిరేక.. పెట్టుబడి వ్యతిరేక కూటమిగా అభివర్ణించారు. ఆ పార్టీలు కారణంగానే బీహార్ పేదరికంలో ఉందని ఆరోపించారు. బీహార్ ప్రజలే ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు వలసదారులుగా వెళ్లిపోయారన్నారు. పిల్లల భవిష్యత్ కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించాలని మోడీ పిలుపునిచ్చారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఇక ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. రెండు దశల్లో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఇంగ్లీష్‌తో సాధికారత..సిగ్గుచేటు కాదు : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: ఇంగ్లీష్ భాష మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్యలకు ఇవాళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. ఇంగ్లీష్ సిగ్గుపడే భాష కాదు అని, అది సాధికారతను కల్పించే భాష అన్నారు. ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పించాలని రాహుల్ అభిప్రాయపడ్డారు. కానీ బీజేపీ-ఆర్ఎస్ఎస్ ఆ భాషను పేద పిల్లలు నేర్చుకోకుండా చేస్తోందని, ఎందుకంటే ప్రశ్నించడం వాళ్లకు ఇష్టం ఉండదని, సమానత్వాన్ని వాళ్లు కోరుకోవడం లేదని రాహుల్ అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఇవాళ ఓ పోస్టు చేశారు. ఇంగ్లీష్ భాష ఆనకట్ట కాదు అని, అదో వారధి అన్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం సిగ్గుచేటు కాదు అని, అది సాధికారత ఇస్తుందన్నారు. ఇంగ్లీష్ గొలుసు కాదు అని,అది గొలుసుల్ని బ్రేక్ చేసే పరికరం అన్నారు. భారత దేశ పేద ప్రజలు ఇంగ్లీష్ నేర్చుకోవద్దన్న ఆలోచనలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ ఉన్నట్లు ఆరోపిం చారు. మాతృభాష తరహాలోనే ఇంగ్లీష్ భాష ముఖ్యమైందని,ఎందుకంటే అది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని,ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందన్నారు.

## సంపాదకీయం

శనివారం 21-06-2025

# ‘భారత్‌లో తయారీ’కి... చైనా పెట్టుబడులు

పొరుగు దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్‌డీఐ) ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి, అర్హమైన వాటికి అనుమతులివ్వాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడే పారిశ్రామిక, సాంకేతిక ఎఫ్‌డీఐలు సత్వరం కార్యరూపం దాల్చేలా చూడాలన్నది కేంద్రం అభిమతం.పొరుగు దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్‌డీఐ) ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి, అర్హమైన వాటికి అనుమతులివ్వాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడే పారిశ్రామిక, సాంకేతిక ఎఫ్‌డీఐలు సత్వరం కార్యరూపం దాల్చేలా చూడాలన్నది కేంద్రం అభిమతం. ఈ ప్రతిపాదనలను, ముఖ్యంగా చైనా నుంచి వచ్చేవాటిని లోతుగా విశ్లేషించి, వేగంగా అనుమతివ్వడానికి అంతర్ మంత్రిత్వ శాఖల కమిటీని నియమించింది. చైనా, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, మయన్మార్, భూటాన్‌లతో భారత్‌కు భూ సరిహద్దులు ఉన్నాయి. వీటి నుంచి వచ్చే ఎఫ్‌డీఐలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని కేంద్రం 2020లో స్పష్టం చేసింది. అప్పటి నుంచి ఈ సరిహద్దు దేశాలు మొత్తం 526 ఎఫ్‌డీఐ ప్రతిపాదనలు సమర్పించగా, వాటిలో 124 ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుంచి ఎఫ్‌డీఐలను స్వీకరించడంపై కొన్ని ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా, జాతీయ భద్రతకు ముప్పు కలగకుండా ఆర్థిక ప్రయోజనాలను అందించగల ప్రాజెక్టులను మాత్రమే కేంద్రం అనుమతిస్తోంది. బీజింగ్ నుంచి ఎఫ్‌డీఐలను స్వీకరించడం ద్వారా స్థానికంగా పారిశ్రామికోత్పత్తినీ, ఎగుమతులనూ పెంచుకోవచ్చని 2024-25 ఆర్థిక సర్వే ప్రతిపాదించింది. ప్రస్తుతం డ్రాగన్ నుంచి వస్తుసేవలను నేరుగా కొనుగోలు చేయడానికి విముఖంగా ఉన్న అమెరికా, ఐరోపాలు ఇతర దేశాలతో ఆర్థిక లావాదేవీలు పెంచుకోవాలని చూస్తున్నాయి. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలంటే భారత్ నుంచి వస్తుసేవల ఎగుమతిని పెంచాలి. అందుకు కావాల్సిన పెట్టుబడులు మనకు కొరవడినందు వల్ల, చైనా నుంచి ఎఫ్‌డీఐలను స్వీకరించడం, అక్కడి కంపెనీలు భారత గడ్డపై ఉత్పత్తి చేపట్టేలా ప్రోత్సహించడం తప్పనిసరి. చైనా నుంచి నేరుగా అమెరికా, ఐరోపాలకు ఎగుమతిచేసే అవకాశాలు తగ్గిపోతున్నాయి కాబట్టి, భారత్‌లో చైనా కంపెనీలు సరకులను ఉత్పత్తి చేసి ఇక్కడి నుంచి ఎగుమతి చేయడం ఉభయతారకంగా ఉంటుంది.

### ఉభయతారక భాగస్వామ్యం

భారతదేశానికి 2000వ సంవత్సరం నుంచి ఈ ఏడాది మార్చి వరకు ప్రవహించిన ఎఫ్‌డీఐలలో చైనా వాటా కేవలం 0.34శాతమే. దాని విలువ 250కోట్ల డాలర్లు. భారత్‌లో ఎఫ్‌డీఐలు పెట్టిన దేశాల్లో బీజింగ్‌ది 23వ స్థానం. యంత్రాంగంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, వేగంగా అనుమతులివ్వడం ద్వారా చైనా నుంచి మరిన్ని ఎఫ్‌డీఐలను ఆకర్షించవచ్చు. పెట్టుబడుల కోసం ఏకగవాక్ష పద్ధతిని పాటించాలి. తమ పెట్టుబడిదారుల ప్రయోజనాలకు, మేధా హక్కులకు భంగం కలగకూడదని ఎఫ్‌డీఐలను అందించే దేశాలు ఆశిస్తాయి. భారత్ అందుకు తగిన భరోసా ఇవ్వాలి. చైనా కొన్ని రంగాల్లో ఆధిక్యత సాధించింది. అమెరికా, ఐరోపాల నుంచి వ్యతిరేకతను తట్టుకోవడానికి ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనాలు, ఆటో విడిభాగాలు, టెలికమ్యూనికేషన్ సాధనాల ఉత్పత్తిని ఇతర దేశాలకు తరలించాలని డ్రాగన్ ఆశిస్తోంది. ఈ వికేంద్రీకరణ నుంచి భారత్ లబ్ధిపొందాలి. సబ్సిడీలు, పన్ను రాయితీలు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, పారిశ్రామిక కారిడార్లలో రాయితీ రేట్లకు భూములు ఇవ్వడం ద్వారా కంపెనీలను ఆకర్షించాలి.‘భారత్‌లో తయారీ’ కింద మన దగ్గర పరిశ్రమల స్థాపనకు పెద్దయెత్తున ఎఫ్‌డీఐలు అవసరం. రహదారులు, రేవులు, విద్యుత్కేంద్రాలను విస్తరించడం ద్వారా తక్కువ వ్యయానికే వస్తూత్పత్తి చేపట్టే అవకాశాన్ని కల్పిస్తే- విదేశీయులు మన దగ్గర పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తారు. కాబట్టి, విదేశీ కంపెనీల కోసం ప్రత్యేక పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేయాలి. వాటి పెట్టుబడులకు భద్రత ఉంటుందని భరోసా కల్పించాలి. భారత్-చైనాలు తమ మధ్య విభేదాలను దౌత్యమార్గంలో సామరస్యంగా పరిష్కరించుకుంటూ ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవాలి. ఉభయ దేశాల పారిశ్రామిక, వ్యాపార మండళ్ల మధ్య నేరుగా చర్చలు జరిగే వెసులుబాటు కల్పించడం కీలకం. చైనా కంపెనీలతో ప్రత్యేకంగా పెట్టుబడి సమావేశాలను నిర్వహించవచ్చు. మరోవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికి భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంతో పాటు, సంయుక్త సంస్థలను ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా పరిశోధన-అభివృద్ధి, నవీకరణ కేంద్రాలు, స్టార్టప్‌ల స్థాపనలో భాగస్వామ్యాలు కుదుర్చుకోవాలి. ప్రస్తుతం చైనా నుంచి ఎగుమతి అయ్యే సరకులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తోంది. దాంతో తన ఉత్పత్తి, సరఫరా గొలుసులను ఇతర దేశాలకు తరలించి, అక్కడి నుంచి ఎగుమతులు చేపట్టాలని డ్రాగన్ తలపెట్టింది. దీన్ని సావకాశంగా తీసుకుని డ్రాగన్ కంపెనీలను భారత్‌కు ఆహ్వానించాలి. ఇక్కడ ఉత్పత్తి వ్యయం తక్కువని, నిపుణ సిబ్బంది పుష్కలంగా దొరుకుతారనే వాస్తవాలను ముందుకు తీసుకురావాలి. ఎగుమతులకే కాకుండా స్థానిక విపణిలోనూ దండిగా అవకాశాలు లభిస్తాయని చాటిచెప్పాలి.

### ఉపాధికి ఊతం

విదేశీ పెట్టుబడులు భారత్‌లో మౌలిక వసతుల విస్తరణకు తోడ్పడతాయి. కొత్త ఫ్యాక్టరీలు, వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. ఆయా కంపెనీల సాంకేతిక పరిజ్ఞానాలు, నైపుణ్యాలు భారతీయ సిబ్బంది ప్రతిభను పెంపొందిస్తాయి. అమెరికా, ఐరోపా దేశాలతో తనకున్న వాణిజ్య ఒప్పందాలను భారత్ ఉపయోగించుకుంటూ... ఇక్కడి నుంచి సరకులు, సేవలను ఎగుమతి చేయవచ్చు. చైనా పెట్టుబడులు, పరిజ్ఞానాలతో తయారయ్యే వస్తువులను విదేశాలకు చౌక ధరలకే పంపించవచ్చు. ఇటీవలి సంవత్సరాల్లో భారత్ నుంచి 45వేల కోట్ల నుంచి 50 వేల కోట్ల డాలర్ల విలువైన వస్తుసేవలు ఎగుమతి అవుతున్నాయి. వాటిలో 30-35శాతం ఎగుమతులు అమెరికా, ఐరోపాలకే చేరుతున్నాయి. చైనా ఎఫ్‌డీఐలు, సాంకేతిక పరిజ్ఞానాలతో ఇండియాలో వస్తువులను తయారుచేస్తే మన ఎగుమతులు 10-20శాతం మేర పెంచుకోవచ్చని అంచనా. అమెరికా, ఐరోపాలకు మన ఎగుమతులు ఏటా 1000-1500 కోట్ల డాలర్ల మేర పెరిగే అవకాశముంది. మరోవైపు ఆగ్నేయాసియా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలతో అనుసంధానించిన సరఫరా గొలుసుల్లో భారత్‌ను కేంద్ర స్థానంగా నిలపాలి. వేగంగా సరకుల బట్వాడాకు, వ్యాపార వృద్ధికి ఏర్పాట్లు చేయాలి.

# పల్నాడులో పిన్నెల్లి పనికిరాడా?



పల్నాడు : పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడి మార్పుపై పార్టీ శ్రేణులు మల్లగుల్లాలు పడుతున్నాయి. ఇప్పటికే దానిపై పార్టీ పెద్దలు కూడా ఆలోచన చేస్తున్నారంట. జిల్లా అధ్యక్షుడి మార్పుపై ఇప్పటికే అనేకసార్లు పల్నాడు పార్టీ శ్రేణులు డిమాండ్ చేసినా.. అధిష్టానం మాత్రం పాత నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డినే కొనసాగిస్తూ వస్తోంది. అయితే ఆయన సొంత నియోజకవర్గం మాచర్లకు కూడా అందుబాటులో లేకుండా పోవడంతో తాజాగా మార్పులుపై మరోసారి చర్చలు మొదలయ్యాయంట. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి స్థానంలో ఇప్పటికే అనేక మంది పేర్లు కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది..

పిన్నెల్లిని మారుస్తారా?

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పల్నాడు జిల్లా వైసీపీ నేతలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఇష్టానుసారం చెలరేగిపోయిన పల్నాడు జిల్లా వైసీపీ నేతలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత సంవత్సర కాలంగా పల్నాడు జిల్లాలో పార్టీ పరిస్థితి గాడిలో పెట్టేందుకు అధిష్టానం అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికి, కార్యకర్తలకు భరోసా ఇవ్వడంలో విఫలం అవుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మాటలు పార్టీ అంతర్గతంగా వినిపిస్తున్నాయి. ప్రదానంగా పల్నాడు జిల్లాకు సంబంధించి గతంలో వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మార్చేస్తున్నారని గట్టి ప్రచారమే జరిగింది..

పాల్వాయి గేటు పోలింగు బూత్‌లో ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లి

ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయ్ గేటు పోలింగు బూత్‌లో పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం చేశారు %ో%. ఈవీఎంను బద్దలుకొట్టడంతో పాటు అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడారు దీనిపై ప్రశ్నించిన చెరుకూరి నాగశిరోమ ణి అనే మహిళను దుర్భాషలాడి బెదిరించారు అలాగే పోలింగ్ మరుసటిరోజు పిన్నెల్లి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అనుచరులతో కలిసి కారంపూడిలో అరాచకం సృష్టించారు. సీఐ టీపీ నారాయణస్వామిపై దాడిచేసి గాయపరిచారు.

పోలింగ్ ముగిసాక అరెస్ట్ భయంతో పరారైన పిన్నెల్లి

వీటన్నింటి మీదా పోలీసులు కేసులు నమోదు చేశారుఅప్పటికే హౌస్ అరెస్టులో ఉన్న పిన్నెల్లి పోలింగ్ ముగిసాక అరెస్ట్ భయంతో పరారయ్యారు .. అయితే ఎన్నికల ఫలితాలకు ముందు అరెస్ట్ కాకుండా హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ మినహాయింపు పొందారు. ఓట్ల లెక్కింపు తర్వాత జూన్ 6వ తేదీ వరకు అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఆ తర్వాత కూడా పొడిగిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.

మళ్లీ గెలిచేది తామే అన్న ధీమాతోనే పిన్నెల్లి అరాచకాలు

పిన్నెల్లి మధ్యంతర బెయిల్‌పై బాధితులు సుప్రీంకోర్టుకు వెళ్లారు అప్పట్లో హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌పై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది దీంతో పిన్నెల్లి పిటిషన్లపై గతంలోనే వాదనలు విన్న ఏపీ హైకోర్టు తీర్పు వెలువరింది%ో% మినహాయింపులను హైకోర్టు కొట్టివేసింది. ముందస్తు బెయిల్ నిరాకరించిన నేపథ్యంలో పిన్నెల్లిని పోలీసులు అరెస్టు చేశారు ఎన్నికల సమయంలో పల్నాడులో మరీ ముఖ్యంగా మాచర్లలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలు యావత్తు రాష్ట్రాన్ని ఆశ్చర్యపరిచాయి %ో% మళ్లీ గెలిచేది తామే అన్న ధీమాతోనే పిన్నెల్లి ఎవర్నీ లెక్కచేయకుండా చెలరేగిపోయారన్న విమర్శలు వెల్లువెత్తాయి

జూన్ 26న అరెస్ట్ అయి 2 నెలలు జైల్లో ఉన్న పిన్నెల్లి

జూన్ 26న అరెస్ట్ అయిన పిన్నెల్లి దాదాపు రెండు నెలలుగా నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు %ో% అరెస్ట్ అయిన మొదటి వారంలో మాజీ సీఎం జగన్ నెల్లూరు జైలుకెళ్లి పిన్నెల్లిని పరామర్శించి వచ్చారు అప్పట్లో జైల్లో ఉన్న పిన్నెల్లిని మాజీ ముఖ్యమంత్రి గట్టిగానే సపోర్ట్ చేశారు . ఈవీఎంను పగలగొట్టడాన్ని సమర్థించారు%ో% అక్కడ అన్యాయం జరిగింది కాబట్టే.. అలా చేయాల్సి వచ్చిందంట%ో%. ఎమ్మెల్యేగా నాలుగు సార్లు వరుసగా గెలిచారంటేనే పిన్నెల్లి ఎంత మంచివాడో అర్థం అవుతుందని కితాబు కూడా ఇచ్చారు. ఆ క్రమంలో ఆగస్టులో పలు కండీషన్లతో ఏపీ హైకోర్టు పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేసింది.

మాచర్లలో కనిపించడమే మానేసిన పిన్నెల్లి

బెయిల్ వచ్చిన తర్వాత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కేసుల భయంతో పల్నాడు జిల్లాకే కాదు మాచర్ల నియోజకవర్గంలో కనిపించడమే మానేశారు. అయినా మాచర్ల వైసీపీ ఇన్చార్జ్‌తో పాటు జిల్లా పార్టీ అధ్యక్ష పదవి కూడా జగన్ ఆయనకే కట్టబెట్టారు. అయితే సొంత నియోజకవర్గంలో కార్యకర్తలపై కేసులు నమోదవుతున్నా పిన్నెల్లి పట్టించుకోవడం లేదంట. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం లేదు. జిల్లా లోని నియోజకవర్గ ఇన్చార్జ్‌లతో కూడా ఆయన టచ్‌లో లేరంట.

గురజాల, మాచర్ల క్యాడర్‌కు దిక్కవుతున్న అంబటీ, అప్పిరెడ్డి

జిల్లాలోని చిలకలూరిపేటలో వైసీపీ ఇన్చార్జ్, మాజీ మంత్రి విడదల రజని, నరసరావుపేట ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎవరికి వారు తమ కార్యకమాలు చేపడుతున్నారు. జిల్లా స్థాయిలోఎక్కడా కార్యక్రమాలు నిర్వహించడంలేదు. గురజాల వైసీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కూడా నియోజకవర్గానికి పూర్తిగా దూరమయ్యారు. దాంతో గురజాల, మాచర్ల కార్యకర్తలకు సమస్య వస్తే గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు , ఎమ్మెల్సీ అప్పిరెడ్డి వచ్చి పరామర్శించే పరిస్తితులు ఏర్పడ్డాయని కార్యకర్తలు వాపోతున్నారు.

పార్టీ ఉనికి కోసం కొత్త అధ్యక్షుడు కావాలంటున్న క్యాడర్

వైసీపీ ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారు. అయితే ఇప్పుడు ఆ పార్టీకి ప్రాతినిధ్యమే లేదు. మరోవైపు పార్టీ శ్రేణులు కేసుల భయంతో వణికిపోతూ బయటకు రావడానికే భయపడుతున్నాయంట. మాజీ మంత్రి విడదల రజనీపై కూడా వరుసగా కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపధ్యంలో పల్నడులో పార్టీకి పూర్వ వైభవం తేవడం కాదు.. కనీసం ఉనికిని కాపాడుకోవాలంటే జిల్లా అధ్యక్షుడ్ని మార్చాలని పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

అధ్యక్షుడ్ని మారుస్తారా? పిన్నెల్లినే కొనసాగిస్తారా?

కొత్త నాయకత్వం ఎంపికకు సంబంధించి వైసీపీ అధిష్టానం సామాజిక వర్గాలు, సీనియార్టీ లెక్కలు కేసుకుంటోందంట. పల్నాడు జిల్లాలో రాజకీయం చేయాలంటే అర్దబలం, అంగబలం వున్న నాయకులు అవసరమని కార్యకర్తలు అంటున్నారు. ఆ క్రమంలో జిల్లా పార్టీ అధ్యక్ష రేసులో నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీమంత్రి విడదల రజని పేర్లు వినబడుతున్నాయి. మరి ఈ సారి అయినా అధిష్టానం మార్పుకి శ్రీకారం చుడుతుందా? లేక పిన్నెల్లి పై వున్న నమ్మకంతో ఆయననే కొనసాగిస్తుందో? చూడాలి

# ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం



అమరావతి, ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు,పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందన్నారు. గురువారం తాడే పల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్4న ప్రజలు, వైఎస్సార్‌పీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంతమైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు. అయినా కేసులు పెట్టారు. రైతుల సమస్యల గురించి ఎవరూ మాట్లాడకూడదు. సంఘీభావం తెలపకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు భయపడు తున్నారు. ఓ టీవీ ఛానెల్‌లో చంద్రబాబు అహంకార మాటలు వినండి. ప్రతిపక్షంను భూస్థాపితం చేస్తారట. ప్రశ్నిస్తున్న వ్యక్తిని భూస్థాపితం చేస్తారా?. ఏడాది కాలంలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజల్లో చంద్రబాబు పాలనపై అసహనం పెరిగింది. ఆ అసహనాన్ని డైవర్ట్ చేస్తూ వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై, నేతలపై కేసులు పెడుతున్నారు. టాపిక్ డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. మద్యం కేసులో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి అరెస్ట్ నిజంగా అశ్చర్యకరం. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని గన్‌మెన్‌ను బలవంతం చేశారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనందుకు గన్‌మెన్‌పై దాడి కూడా చేశారు. తనపై జరిగిన దాడిని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి, గవర్నర్, డీజీపీకి గన్‌మెన్ లేఖ రాశారు. మరో గన్‌మెన్‌ను ప్రలోభాలకు గురిచేసి వారికి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారు. చెవిరెడ్డితో పాటు ఆయన కొడుకును కేసులో ఇరికించారు. సొంత నియోజవకర్గంలో గెలవలేని వ్యక్తి. చంద్రగిరిలో ఇబ్బంది ఉండకూడదనే చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు. తప్పుడు కేసులో పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకొచ్చాం. మళ్లీ తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. సురేష్ భార్యపైనా కేసులు పెట్టారు. వల్లభనేని వంశీపై 11 కేసులు పెట్టారు. జోగి రమేష్ కొడుకు, కాకాణిపై తప్పుడు కేసులు. కృష్ణమోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డిపైనా అక్రమ కేసులు పెట్టారు. కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్నినాని, వైవి సుబ్బారెడ్డి,ఆయన కుమారుడిపై తప్పుడు కేసులు. దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే ఆర్కే,అంబటి రాంబాబు, విడదల రజినిపై తప్పుడు కేసులు దళిత ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పైనా అక్రమ కేసులు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిపై, ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్, గోరంట్ల మాధవ్‌పై కేసులు. ఇలా వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఏం పాపం చేశారు? ఏం చేశారని కొమ్మినేనిని అరెస్ట్ చేశారు?టీవీ డిబెట్‌లో అనలిస్ట్ మాటలకు కొమ్మినేనికి ఏం సంబంధం? గతంలో కేఎస్ఆర్ ఉద్యోగాన్ని చంద్రబాబు ఊడగొట్టిం చారు. కేఎస్ఆర్ అరెస్ట్ అక్రమమేనన్న సుప్రీంకోర్టు.. తనకున్న విచక్షణాధికారాల్ని ఉపయోగించి ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలించింది. సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టులాంటిదని జగన్ అన్నారు. ప్రజల కోసం ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. 32లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 22 లక్షల ఇళ్లను మంజూరు చేసి 10లక్షల ఇళ్లు పూర్తి చేశాం. చట్టం చేసి మరి నామినేటెడ్ పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించ్చాం. మహిళలపై ఎవరికి గౌరవం ఉంది?. మహిళలంటే చంద్రబాబుకు గౌరవం లేదు. వెన్నుపోటు పొడవటంలో చంద్రబాబుకు ఆయనే సాటి అంటూ విమర్శించారు. 5వేల కోట్లు కరెంట్ బిల్లుల బాదుడు,గవర్నమెంట్ స్కూళ్లు కాలేజీ కాలేజీల్ని నిర్వీర్యం చేశాడు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో ఫీజుల పేరిట బాదుడే బాదుడే. రేషన్ వెహికల్స్ వాహనాల్ని తీసేశాడు. రేషన్ ద్వారా ఇచ్చే పప్పు దాన్యాల్ని ఎగనామం పెట్టాడు. ఫలితంగా పప్పు దాన్యాల రేట్లు పెంచి బాదుడే బాదుడు. కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి.. సుమారు 3లక్షలపై చీలూకు ఉద్యోగాల్ని తొలగించారు. పంటలకు సరైన మద్దతు లేదు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏమైనా ఒరిగిందా అంటే? అదీ లేదు. వచ్చీ రాగానే పీఆర్సీ అన్నారు. పీఆర్సీని ఆపేశారు. ఈ జులై 1వ తారీఖుతో కలిసి నాలుగు డీఏ ఇవ్వాలి. ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన 20 వేలకోట్ల వరకు ఆపేశారు. చంద్రబాబు తాను అబద్ధమాడుతూ.. తానెప్పుడూ ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టడం లేదన్నాడు. మద్యం ఆదాయం తాకట్టుపెట్టడం లేదు. కానీ 4-4-2025 నాడు విడుదల చేసిన జీవో 69 కింద ఏపీఎండీసీ కింద 436 మినరల్ ప్రాజెక్ట్‌ను తాకట్టు పెట్టారు. వాటి విలువ 191,000 కోట్లు అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను అందరూ రెడీగా పెట్టుకోవాలి. చంద్రబాబు తన పాలన గురించి తెలుసుకునేందుకు మీ ఇంటికి ఎమ్మెల్యేలు, ఇతర నేతల్ని పంపిస్తున్నారు. నేతలు వచ్చినప్పుడు మ్యానిఫెస్టో, బాబష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో బాండును అందించారు. ఆ బాండు, ఎన్నికల మ్యానిఫెస్టో చూపిస్తూ ఎంత వరకు ఎన్నికల హామీలు నెరవేర్చారో అడగండి. అప్పుడైనా చంద్రబాబుకు ఎన్నికల హామీలు నెరవేర్చుతారో చూడాలి. ఒకవేళ మీ వద్ద ’బాబు మ్యానిఫెస్టోని గుర్తు తెచ్చుకుంటూ’ అనే పేరుతో చంద్రబాబు మ్యానిఫెస్టోను డౌన్‌లోడ్ చేసుకునేలా క్యూఆర్ కోడ్‌ను వైఎస్సార్‌సీపీ అందుబాటులోకి తెస్తుంది’ అని అన్నారు. ప్రభుత్వంపై ఫైట్ చేయండి. రాష్ట్ర ప్రజల తరుపున వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# పోలీసు విధులకు ఆటంకం కలిగిచిన అంబటి

గుంటూరు, వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా కొర్రపాడు వద్ద అంబటి తన సోదరుడు మురళితో కలిసి పోలీస్ ఆంక్షలను ధిక్కరించారు. బారికేడ్లు తోసేసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారించిన పోలీసులను కూడా అంబటి నెట్టివేశారు. విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారంటూ వివిధ సెక్షన్ల కింద పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. జగన్ బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో వైకాపా కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ఆయన ర్యాలీ గుంటూరు, నల్లపాడు, మేడికొండూరు మీదుగా పల్నాడు జిల్లా వరకు సాగింది. గుంటూరు, పల్నాడు జిల్లాల సరిహద్దు ప్రాంతం కొర్రపాడు శివారులోని ఒక పెట్రోల్ బంకు వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటుచేశారు. జగన్ వాహనంతో పాటు మరికొన్ని ముందుకెళ్లగా.. రద్దీని నియంత్రించేందుకు వెనుక ఉన్న వాహనాలను పోలీసులు ఆపారు. మాజీమంత్రి అంబటి రాంబాబు అక్కడికి వచ్చి.. వాహనాలను ఎందుకు ఆపారని, వెంటనే పంపాలని పోలీసులతో వాదనకు దిగారు. వాహనాల సంఖ్య ఎక్కువగా ఉందని, ఏటుకూరు వద్ద ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోయినందున జగన్ కాన్వాయ్‌కు ఇబ్బంది కలగకూడదనే వాహనాల్ని ఆపామని పోలీసులు వివరించినా వినిపించుకోలేదు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన అంబటి.. ఓ దశలో తన సోదరుడు మురళితో కలిసి రోడ్డుపై అడ్డుగా పెట్టిన బారికేడ్లు నెట్టేశారు. అడ్డుచెప్పిన పోలీసులపై నోరు పారేసుకుని వారిపైకి దూసుకెళ్లారు. జగన్ రెంటపాళ్ల పర్యటనలో నిబంధనలు ఉల్లంఘించడంపై సత్తెనపల్లి పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వైకాపా నేత, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సత్తెనపల్లి వైకాపా ఇన్‌ఛార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డితో పాటు మరికొందరిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే వివాదాస్పద ప్లకార్డులు ప్రదర్శించిన వైకాపా కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా రెంటపాళ్లలో జగన్ పర్యటనలో రవితేజ అనే కార్యకర్త వీటిని ప్రదర్శించాడు. దీంతో 88 తాళ్లూరు గ్రామానికి చెందిన అతడిని అరెస్టు చేశారు. సత్తెనపల్లి తెదేపా నాయకులు, తెలుగు మహిళల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నకరికల్లు పోలీసు స్టేషన్‌లో పోలీసులు రవితేజను ప్రశ్నిస్తున్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లె నియోజకవర్గంలోని రెంటపాళ్లకు వెళ్లినప్పుడు వైకాపా శ్రేణులు ప్రజలను భీతావహుల్ని చేసే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలను ప్రదర్శించారు. నినాదాలు చేశారు. జగన్ ఇటీవల రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వైకాపా శ్రేణులు ఇలాగే చెలరేగిపోతున్నాయి.

# నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

హైదరాబాద్, రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# కేసీఆర్‌కు కష్టాలే?

హైదరాబాద్,నాలుగు సార్లు పిలిచారు. గంటల తరబడి సుదీర్ఘంగా విచారించారు. ఫోన్ ట్యాపింగ్ ఎలా చేశారు? ఎందుకు చేశారు? ఎవరు చెబితే చేశారు? ఎవరి అనుమతి తీసుకున్నారు? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు? ఇలా రకరకాల ప్రశ్నలు అడిగారు. సిట్ ఎంతగా గుచ్చిగుచ్చి ఎంక్వైరీ చేస్తున్నా.. %యా×దీ% మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మాత్రం గమ్మునుంటున్నారట. తెలీదు.. గుర్తులేదు.. కాదు.. అవును.. ఇలా పొడిపొడి మాటలే మాట్లాడుతున్నారట. ఇక, ఇలా అయితే లాభం లేదని అనుకుంటున్న సిట్.. ప్రభాకర్‌రావును కస్టడీకి తీసుకోవాలని భావిస్తోంది. అరెస్ట్ దిశగా అడుగులు వేస్తోంది.

సుప్రీంకోర్టుకు సిట్?

ప్రభాకర్‌రావును అరెస్ట్ చేయవద్దంటూ సుప్రీంకోర్టు రక్షణ ఉంది. ఆ కండిషన్ మేరకే ప్రభాకర్‌రావును అమెరికా నుంచి ఇండియాకు రప్పించింది కోర్టు. అందుకే ఇప్పటి వరకూ జరిగిన విచారణలో కింగ్ పిన్ సహకరించట్లేదనే కారణంతో ఆయన్ను అరెస్ట్ చేసేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా సుప్రీంకోర్టును సిట్ ఆశ్రయించనున్నట్టు సమాచాచరం. అంతేకాదు కస్టోడియల్ విచారణ కోసం నాంపల్లి కోర్టులోనూ పిటిషన్ వేసే అవకాశం కనిపిస్తోంది. అదే జరిగితే.. ప్రభాకర్‌రావును అరెస్ట్ చేస్తే.. కస్టడీకి తీసుకుంటే.. ఇక నిజాలు రాబట్టడం మరింత ఈజీ అవుతుంది. అప్పుడిక ఆనాటి సీఎం కేసీఆర్ మెడకు ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు బిగుసుకునే అవకాశం ఎక్కువగా ఉందంటున్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకే ప్రభాకర్‌రావు అండ్ టీమ్..

విచారణకు ఆ ఐపీఎస్‌లు..

ఫోన్ ట్యాపింగ్ కోసం టెలికాం సర్వీసులకి పంపిన నెంబర్లపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభాకర్ రావు టీమ్ అప్పట్లో మావోయిస్టుల సానుభూతిపరులు అంటూ కొన్ని ఫోన్ నెంబర్లను ట్యాపింగ్‌కు సిఫారసు చేసినట్టు సమాచారం. వాటికి అనుమతులు ఎలా ఇచ్చారు? డీజీపీ జితేందర్, అనిల్ ఇచ్చిన వివరాల మేరకు ఆ స్టేట్‌మెంట్‌లను ధృవీకరించేందుకు గురువారం నాటి ప్రభాకర్‌రావు విచారణ కీలకంగా మారింది. త్వరలో మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ సీఎస్ సోమేష్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయనున్నట్టు తెలుస్తోంది.

మావోయిస్టుల పేర్లు చెప్పి..

మావోయిస్టులకు మద్దతు, నిధులు సమకూరుస్తున్నారనే ఏకైక కారణంతో ఇష్టారీతిన ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు విచారణలో వెలుగు చూస్తోంది. ఎన్నికలకు ముందు నెల రోజులు.. ఏకంగా 600 మంది ఫోన్ కాల్స్ చాటుగా విన్నారని తేలింది. అందులో ఆనాటి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నుంచి ఎన్నికల సర్వేలు

# అమెరికా వెళ్లే విద్యార్థులకు వీసోదయం

వాషింగ్టన్, అమెరికాలో చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌తో తమ దేశంలోకి వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొ÷ఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏ ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమతమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి' అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

# బావ మాట బంగారు బాట!

హైదరాబాద్,ఈ రేసు కేసులో కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ అరెస్ట్ అవుతారన్న ప్రచారం విస్తృతంగా సాగింది. జైలుకు వెళ్లాల్సి వచ్చినా రెడీ అంటూ కేటీఆర్ స్వయంగా ప్రకటించడంతో ఉత్కంఠ నెలకొంది. ఒకవైపు కేసీఆర్ ఫాంహౌస్ విడిచి రావడం లేదు. కవిత దాదాపు వేరు కుంపటి పెట్టుకున్నారు. కేటీఆర్‌తో హరీష్‌రావుకి విభేదాలున్నట్లు పెద్దఎత్తున ప్రచారం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో కేటీఆర్ అరెస్ట్ అయితే పరిస్థితేంటని గులాబీశ్రేణుల్లో గుబులు కనిపించింది. అయితే తనపై ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ కేటీఆర్ విచారణ సందర్భంగా హరీష్‌రావు ఆయన వెన్నంటే ఉండటం ఆసక్తికరంగా మారింది.

కేటీఆర్‌ని 8 గంటలు విచారించిన ఏసీబీ

ఫార్ములా–ఈ రేస్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ విచారణ చేశారు. ఈ సారి ప్రధానంగా ఫార్ములా–ఈ ఆపరేషన్స్ సంస్థతో పరిచయం, రేసు నిర్వహణ కోసం జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, నిధుల చెల్లింపుల వంటి అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇదే కేసులో కేటీఆర్‌ను జనవరి 9న ఏసీబీ అధికారులు విచారించారు. అనంతరం%ౕ% రేస్ నిర్వహణపై ఎఫ్ఈవో ప్రతినిధులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండుసార్లు విచారించారు. వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగానే కేటీఆర్‌పై విచారణ సాగినట్లు తెలుస్తోంది. కేటీఆర్ వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న అధికారులు అవసరమైతే మరోసారి పిలుస్తామని చెప్పి పంపించి వేశారు.

సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అప్పగింతకు అంగీకరించిన కేటీఆర్

విచారణలో 2021 జనవరి నుంచి 2023 డిసెంబరు వరకు వాడిన సెల్‌ఫోన్‌తోపాటు ల్యాప్‌టాప్‌లను తమకు అప్పగించాలని అధికారులు కోరగా%ౕ% కేటీఆర్ అంగీకరించినట్లు సమాచారం. దాదాపు ఎనిమిది గంటలపాటు రెండు, మూడు విడతలుగా ఆయనను ప్రశ్నించారు. మధ్యలో భోజన విరామమిచ్చారు. విచారణ తతంగం మొత్తాన్నీ వీడియో చిత్రీకరించారు. ఆయన చెప్పిన వివరాలను నమోదు చేసి సంతకం తీసుకున్న తర్వాత విచారణ ముగిసిందని, అవసరమైతే మరోమారు హాజరుకావాల్సి ఉంటుందని చెప్పి కేటీఆర్‌ను పంపించారు. అక్కడ నుంచి నేరుగా కేటీఆర్ బీఆర్ఎస్ కార్యాలయానికి చేరుకున్నారు.

మహా అయితే అరెస్ట్ చేస్తారని వ్యాఖ్యనించిన కేటీఆర్

ఈ విచారణ సందర్భంగా కేటీఆర్ అరెస్ట్ అవుతారన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. ఒకవైపు కేటీఆర్ అరెస్ట్ అనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయితే.. స్వయంగా కేటీఆరే తన అరెస్టుపై లీకులు ఇవ్వడం మరింత ఉత్కంఠ రేపింది.ఏసీబీ విచారణకు హాజరవుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారాయన. ఎన్నిసార్లైనా విచారణకు వస్తానంటూనే.. మహా అయితే అరెస్ట్ చేస్తారంటూ.. మళ్లీ జైలుకెళ్లాల్సి వచ్చినా రెడీ అని వ్యాఖ్యానించారాయన. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరెస్ట్ అయితే ఎట్లా? అసలే కేసీఆర్ ఆరోగ్యం బాలేదు. ఫ్యామిలీలో సఖ్యత లేదు. గులాబీ బాస్ ఫాంహౌజ్ విడిచిరావట్లేదు. ఎమ్మెల్సీ కవిత కారు దిగేశారు. అటు కేసీఆర్ రాక.. కవిత లేక.. కేటీఆర్ జైలు కెళితే ఏంటి పరిస్థితి? గులాబీ దండులో తీవ్ర ఆందోళన కనిపించింది.

విభేదాల ప్రచారానికి చెక్ పెట్టేలా వ్యవహరించిన హరీష్‌రావు

అయితే దానికి సమాధానంగా అన్నట్లు ట్రబుల్ షూటర్‌గా పేరున్న మాజీ మంత్రి హరీష్‌రావు వ్యవహరించారు. కేటీఆర్, హరీష్‌రావులకు విభేదాలున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో దానికి చెక్ పెట్టేలా హరీష్‌రావు వ్యవహరిస్తున్నారు. కవిత ఎపిసోడ్ తో కేసీఆర్ కుటుంబంలో మొదలైన రాజకీయ



విభేదాలు, బిఆర్ఎస్ లో మొదలైన రాజకీయ ఆధిపత్య పోరుపై పెద్ద ఎత్తున్న ప్రచారం జరిగింది. అందులో భాగంగా కేసీఆర్ దేవుడే కానీ ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలు చేరాయి అంటూ కవిత చేసిన వ్యాఖ్యలు కేటీఆర్, హరీష్ లను ఉద్దేశించినవే అన్న ప్రచారం తెలంగాణ రాజకీయాలలో గట్టిగా జరిగింది.

హరీష్ రావుకి నోటీసులపై స్పందించని కవిత

కుటుంబ విభేదాలపై ప్రచారాన్ని బలపరుస్తూ కవిత కూడా తన జాగృతి సంస్థతో సొంత కార్యక్రమాలు నిర్వహించుకుంటూ దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు కవిత మెల్లిమెల్లిగా దూరమవుతున్నట్లు కనిపిస్తున్నారు. అయితే అటు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్, హరీష్‌లకు కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు నోటీసివ్వడంతో తన తండ్రికి మద్దతుగా గళం వినిపించిన కవిత హరీష్ విషయంలో మౌనంగా ఉండిపోయింది. అలాగే ఇటు ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌ను ఏసీబీ విచారించడంపైనా కవిత రియాక్ట్ కాలేదు. దీనితో కవిత కు ఇప్పుడు అన్న కేటీఆర్, మామ హరీష్ ఇద్దరు కూడా రాజకీయ ప్రత్యర్థులుగా మారిపోయారా అన్న అనుమానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో నేడు ఏసీబీ విచారణకు హాజరయిన కేటీఆర్ మీడియా ముందుకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలతో విరుచుకుపడ్డారు.

కేటీఆర్‌కు మద్దతుగా నిలిచిన హరీష్‌రావు

అయితే ఆ సమయంలో కేటీఆర్‌కు మద్దతుగా హరీష్‌రావు ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కేసీఆర్ బీఆర్ఎస్ పగ్గాలను కేటీఆర్ చేతిలో పెడితే హరీష్ పార్టీని రెండు ముక్కలుగా చీలుస్తారని, కేటీఆర్ ఎదుగుదలకు హరీష్ అడ్డగోడలా నిలబడ్డారని ప్రత్యర్థులు విమర్శలు గుప్పించారు. అయితే ఆ ఆరోపణలన్నిటి సమాధానంగా హరీష్ పార్టీ పరంగా నాయకత్వ మార్పు నుంచి మరే ఇతర మార్పులకైనా కేసీఆర్ సిద్ధపడితే అందుకు తన పూర్తి మద్దతు ఉంటుందని, అది కేటీఆర్ నాయకత్వమైన తానూ స్వాగతిస్తానని గతంలోనే ప్రకటించారు. దానికి తగ్గట్లే తర్వాత కేటీఆర్, హరీష్‌రావులు వరుసగా భేటీ అయి తమ విభేదాలు లేవని స్పష్టం చేసే ప్రయత్నం చేశారు. తాజాగా కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైనప్పుడు హరీష్‌రావు ఆయన వెన్నంటే ఉండటంతో గులాబీశ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

హరీష్‌రావుకి సముచిత ప్రాధాన్యత ఇస్తున్న కేటీఆర్

అటు కేటీఆర్ కూడా తన తండ్రి కేసీఆర్ తో సమానంగా హరీష్ కు ప్రాముఖ్యత ఇస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందులో భాగంగానే కాళేశ్వరం వివాదంపై విచారణకు నోటీసులు ఇచ్చినప్పుడు కేసీఆర్ తో పటు హరిష్‌ను కూడా సమర్థిస్తూ రేవంత్ సర్కార్ పై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేటీఆర్. మొత్తానికి బీఆర్ఎస్‌లో కవిత రేపిన చిచ్చు హరీష్, కేటీఆర్ లను దగ్గర చేసిందా? అన్న చర్చ మొదలైందిప్పుడు.

# ఆ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వద్దని కేంద్రాన్ని కోరాం..

హైదరాబాద్,దేశ రాజధాని ఢిల్లీ పర్యటన లో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు పోలవరం బనకచర్ల ప్రాజెక్టు కు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

ఇప్పటివరకు డీపీఆర్ ఇవ్వలేదు..

బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ %అశీష% ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు.

వీలైతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం..

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ %అశీష% ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# రెడ్‌బుక్ తప్ప పేదలను ఆదుకునే చర్యలేవీ

అమరావతి,ఎంత సేపు 'రెడ్ బుక్.. రెడ్ బుక్' తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి కనిపించడం లేదని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడారు. రామగిరి మండలం ఏడుకుర్రాకులలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను 14 మంది టీడీపీ వాళ్లు సామూహిక అత్యాచారాన్ని చేశారు. కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా భయపెట్టింది నిజం కాదా?. తండ్రి లేని ఆ కుటుంబాన్నీ భయపడితే వాళ్లు ఊరు విడిచి వెళ్లింది నిజం కాదా?. ఆ బాలికకు న్యాయం చేసే దమ్ము చంద్రబాబుకు లేదా?. న్యాయం చేయాలనే సిన్సియారిటీ ఆయనకు లేదు. అనంతపురం జిల్లాలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలిక కనిపించటం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆరు రోజుల తర్వాత ఆ పాప శవమై దొరికింది. కుప్పం నియోజకవర్గంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేశారు. ఈ మనిషా ఆడవారి గౌరవం గురించి మాట్లాడేది. ఎంత సేపు రెడ్ బుక్.. రెడ్ బుక్ తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన ఏది?' అని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అన్నాడు.. సూపర్ సెవెన్ అన్నాడు. ప్రతీ కుటుంబంలో మహిళలు తన సొంత కాళ్ల మీద నిలబడాలి. మహిళలు స్వయంగా వాళ్ళ కాళ్ల మీద వాళ్లు నిలబడాలి అని ఆరాట పడ్డాం. మహిళలకు ఎంతో చేసింది ఒక్క వైసీపీ ప్రభుత్వం మాత్రమే. చట్టం చేసి మరీ 50 శాతం పదవులు మహిళలకు ఇచ్చిన ఘనత జగన్‌దని అన్నారు. ఎవరికి మహిళల మీద గౌరవం ఉంది అని అడుగుతున్నా. మంచి చేసినా మాకా.. ఆ ముసుగులో ఇలాంటి పనులు చేసిన ఆయనకా. మహిళలకు అయినా.. పిల్లను ఇచ్చిన మామకు అయినా వెన్నుపోటు పొడవటంతో ఆయనకు ఆయనే సాటి. ఎన్నికల ముందు జగన్ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోవు.. ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్తా అని చెప్పిన చంద్రబాబు.. చూ మంతర్ అంటూ సూపర్ సిక్స్ మొత్తం చేసేసా అని చెబుతున్నారు. ఎవరైనా సూపర్ సిక్స్ అని అడిగితే నీ నాలుక మందం అని బెదిరిస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి 36 వేలు ఇస్తామని చెప్పారు.. ఎంత ఇచ్చారు. ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. 18 ఏళ్లు నిండిన మహిళకు ఆడబిడ్డ నిధి ఇస్తామన్నారు.. 2.10 కోట్ల మంది మహిళలు ఓటర్లుగా ఉన్నారు. 60 ఏళ్లు నిండిన వాళ్లను తీసేస్తే 1.80 కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మళ్ళీ పీ4 అని కొత్త డ్రామా ఆడుతున్నారు. 1.59 కోట్ల మందికి దీపం గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలి అంటే 4109 కోట్లు ఖర్చు అవుతుంది. దీనికి టికీ ఏడాది బ్జడెట్ కేటాయింపు 860 కోట్లు. మరి చెప్పిన మాటలు మొత్తం మోసం కాదా అని అడుగుతున్నా' అని జగన్ ప్రశ్నించారు. 'మహిళలకు ఉచిత బస్సు అన్నిటికన్నా సులభం. రాష్ట్రంలో మహిళలు మొత్తం ఎదురుచూస్తున్నారు. సంవత్సరం అయ్యింది, పండుగల పేర్లు మారుతున్నాయి. అధ్యయనం కోసం ఎక్కడికో వెళ్ళాల్సిన పనేముంది.. ఆర్టీసీకి డబ్బులు ఇస్తే చాలు. ఎవరికి కావలసిన వాళ్ళు అక్కడకు వెళ్ళి చూసి వస్తారు. 50 ఏళ్లకు పెన్షన్ అన్నారు.. రాష్ట్రంలో 20 లక్షల మంది అర్హులు ఉన్నారు. మొదటి సంవత్సరం ఎవరికీ ఇవ్వలేదు.. రెండవ ఏడాది వచ్చింది. ఇచ్చే పెన్షన్లు కూడా తగ్గించేశారు. ఎన్నికల తర్వాత ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ఒక్కటి కొత్తది ఇవ్వకపోగా ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ప్రధాని పీఎం కిసాన్తో సంబంధం లేకుండా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేలు ఇస్తా అన్నాడు. గత ఏడాది ఒక్కరికి కూడా రూపాయి ఇవ్వలేదు.. ఇది మోసం కాదా? అని ప్రశ్నించారు. . రాష్ట్రంలో 10,716 కోట్లు ఇవ్వాల్సింది ఎగగొట్టారు. తల్లికి వందనం పేరిట తల్లులకు వంచన చేస్తున్నారు. ప్రతీ విద్యార్థికి ఎలాంటి షరతులు లేకుండా ఒక్కొక్కరికీ 15 వేలు ఇస్తా అన్నాడు. ఆంక్షలు లేవు..

# ఇరాన్ అణు స్థావరాలు దెబ్బతిన్నాయా?

టెహ్రాన్,ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఇప్పటికే దాడుల్లో ఇరాను ముఖ్యులు హతమయ్యారు. ఖొమేనిని కూడా అంతమొందిస్తామని అంటున్నారు. ఇకపోతే పలు యురేనియం శుద్ధి కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేసింది. అయితే.. అణు బాంబుల తయారీ కోసం టెహ్రాన్‌కు ఉన్న అన్ని వనరులను సమూలంగా నాశనం చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలంటూ ఐడీఎఫ్ పోస్ట్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత కాసేపటికే అక్కడ ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ ప్లాంట్ ఉపగ్రహ చిత్రాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అక్కడి ప్రజలకు ఐడీఎఫ్ వార్నింగ్ ఇచ్చింది. ఆ రియాక్టర్ సమీపంలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని హెచ్చరించింది. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటలకే అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. అయితే, ప్రస్తుతానికి అక్కడ రేడియేషన్ ప్రమాదం ఏదీ లేదని తెలుస్తోంది. అరాక్ హెవీ వాటర్ రియాక్టర్.. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ హెవీ వాటర్‌ను న్యూక్లియర్ రియాక్టర్లు చల్లబర్చేందుకు ఉపయోగిస్తారు. అయితే ఈ పక్రియలో ప్లూటోనియం ఉప ఉత్పత్తిగా లభిస్తుంది. దీన్ని అణ్వాయుధాల తయారీలోనూ వినియోగిస్తారు. అంటే.. శుద్ధి చేసిన యురేనియం లేకుండానే అణుబాంబును అభివృద్ధి చేసేందుకు ఇరాన్‌కు ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇది.2015లో ప్రపంచదేశాలతో కలిసి ఇరాన్ అణుఒప్పందంపై సంతకం చేసింది. ఆ ఒప్పందానికి అనుగుణం గానే 2019లో హెవీ వాటర్ రియాక్టర్ సెకండరీ సర్క్యూట్‌ను టెహ్రాన్ ప్రారంభించింది. అప్పట్లో ఈ అరాక్ రియాక్టర్‌ను రీడిజైన్ చేసేందుకు ఇరాన్‌కు బ్రిటన్ సాయం చేసింది. ప్లూటోనియం ఉత్పత్తిని పరిమితం చేసేలా దీన్ని పునర్‌నిర్మించేందుకు సన్నాహాలు జరిగాయి. అయితే, ఇరాన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్లూటోనియం ఉత్పత్తిని పెంచుతున్నట్లు తెలిసింది. సాధారణంగా ఈ కార్యక్రమాలపై ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంటుంది. కానీ, ఇరాన్ వీరిపై ఆంక్షలు విధించడంతో.. హెవీ వాటర్ రియాక్టర్ కేంద్రం సామర్థ్యాలపై అంచనాల్లేకుండా పోయాయని ఐఏఈఏ వెల్లడించింది.

# భారీ ఎదురుదెబ్బ...

టెహ్రాన్/టెవీ అవీవ్: ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. రెండు వైపుల నుంచి బాంబు దాడులు పీక్ స్టేజ్ చేరుకున్నాయి. ఇజ్రాయెల్‌పూ ఇరాన్ దళాలు విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న బాలిస్టిక్ క్షిపణుల కారణంగా ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థ ధ్వంసమైంది. ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రులు, స్కూల్స్, నివాస ప్రాంతాల్లోకి ఇరాన్ క్షిపణులు దూసుకెళ్లాయి. దీంతో, భారీగా ప్రాణ నష్టం జరిగినట్టు తెలుస్తోంది.తాజాగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్‌లోని పలు నగరాల్లో బీభత్సం సృష్టించాయి. టెలీ అవీవ్, రామత్‌గాన్, హెూలోన్, బెర్జీబా నగరాలపై ఇరాన్ విరుచుకుపడింది. దీంతో, భయానక వాతావరణం నెలకొంది. బీర్షెబాలోని సోరోకా ఆసుప్రతిపై ఇరాన్ దాడి చేయడంతో భవనం పూర్తిగా దెబ్బతింది. అనంతరం, ఆసుపత్రిలో ఉన్న పేషంట్స్, వైద్యులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారు. అత్యవసర బృందాలు స్పందించడంతో వారంతా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలు వైరల్‌గా మారాయి.మరోవైపు.. ఇజ్రాయెల్‌లోని హెూలోన్ ప్రాంతంలో నివాసాలపై ఇరాన్ దాడులకు తెగబడింది. ఈ క్రమంలో పలువురు పౌరులు తీవ్రంగా గాయపడ్డారని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ నివేదించింది. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ప్రధాన, అతిపెద్ద ఆసుపత్రిపై ఇరాన్ దాడులు చేయడంతో భారీ నష్టం జరిగిందని చెప్పుకొచ్చింది. ఇజ్రాయెల్ రాజధాని టెలి అవీవ్‌లోని బహుళ అంతస్తు భవనాలపై క్షిపణి దాడులు జరగడంతో అవి పూర్తిగా దెబ్బతిన్నాయి. అంతకుముందు.. ఇరాన్ సైనిక సామర్థ్యం అణ్వస్త్ర స్థాయికి చేరకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా దాడులతో దండయాత్ర చేస్తున్న ఇజ్రాయెల్ బుధవారం తన బాంబుల కుంభవృష్టిని కురిపించింది. ఇరాన్‌లోని 40 కీలక ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడింది. యురేనియం శుద్ధి ప్రక్రియలో కీలకమైన సెంట్రీఫ్యూజ్‌లను తయారుచేసే కర్మాగారంపై భీకరస్థాయిలో మిస్సైళ్లను ప్రయోగించింది. ఇరాన్ సాయుధశక్తిని నిర్వీర్యం చేసేందుకు క్షిపణుల ఉత్పత్తి ఆయుధ ప్లాంట్‌లపైనా ఇజ్రాయెల్ వందల కొద్దీ డ్రోన్లను ఎక్కుపెట్టింది.ఇరాన్ అంతర్గత భద్రత శాఖ ప్రధాన కార్యాలయంపైనా యుద్ధవిమానాలు దాడులు చేశాయి. ప్రతిగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్ భూభాగాలపై క్షిపణులను పేలుస్తూ విధ్వంసం సృష్టిస్తోంది. ఇరాన్ జరిపిన ప్రతిదాడుల్లో ఇప్పటిదాకా 24 మంది చనిపోయారు.

# బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !




హైదరాబాద్,బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృథాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృథాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృథాగా పోయింది. కేవలం కమిషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యవహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృథాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృథానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి.

# ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

ముంబయి,మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడంలేదు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం సాయంత్రం నుండి ఇప్పటివరకు 200 మి.మీ. వర్షపాతం నమోదైందని వెల్లడించింది. ముంబయి, పరిసర ప్రాంతాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాల కురస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతుండడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రజలు అధికారిక సూచనలను పాటించడంతో పాటు అపోహలకు లోనుకావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# జగన్ ది పెద్ద ప్లానే కదా !



అమరావతి,వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ పెద్ద ప్లాన్ లో ఉన్నారా అన్న చర్చ సాగుతోంది. ఆయన వ్యూహాలు కార్యాచరణను చూస్తే కనుక ఇలాంటిదేదో ఉందని అనిపిస్తోంది. ఇంతకీ విషయం ఏమిటి అంటే జగన్ ఇపుడు ఏమి మాట్లాడుతున్నాడో కూటమి నేతలకు అసలు అర్థం కావడం లేదు అంటున్నారు.సాధారణంగా కూటమి అధికారంలో ఉంటే మరో బలమైన సామాజిక వర్గంగా ఉన్న రెడ్డీలు భయపడతారు కానీ ఈసరి సీన్ రివర్స్ లో ఉంది అని అంటున్నారు. ఇక వైసీపీ అధికారంలో ఉన్నపుడు అమరావతి రాజధాని కమ్మ వారి కోసమే అని ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అంతే కాదు వైసీపీ అధికారంలో ఉన్నపుడు వైసీపీలో చాలా మంది ఫైర్ బ్రాండ్ లీడర్స్ ఉండేవారు.వారంతా అప్పటి ప్రతిపక్షం అయిన టీడీపీ మీద హాట్ కామెంట్స్ చేసేవారు. వల్లభనేని వంశీ కొడాలి నాని వంటి వారు రెచ్చిపోతూ ఒక స్థాయి దాటి కూడా మాట్లాడేవారు. వారు చేసే విమర్శలు కూడా సభ్య సమాజంలో చాలా మంది జీర్ణించుకోలేని విధంగా ఇబ్బందిగా ఉండేవని అంటారు.ఇలా ఆనాడు వారు చేసిన విమర్శల ఫలితంగా హద్దూ అదుపూ లేని నోటి దురుసు వల్ల జైలు పాలు అవుతున్నారు. చాలా మంది నేతలు బొక్క బోర్లా పడ్డారు కూడా అని అంటున్నారు. ఇక ఏపీలో చూసుకుంటే రాజకీయ వైరంతో పాటు సామాజిక వైరం కూడా పెద్ద ఎత్తున సాగుతూ వస్తోంది.ఇది దుష్పరిణామాలకు దారి తీసేలా ఉన్నా కూడా ఎందుకో అది అలా కంటిన్యూ అవుతోంది అని అంటున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసుకున్నపుడు ఏపీలో 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమికి మొత్తం ఏపీలోని కమ్మ వారి జనాభాలో 98 శాతం ఓటు వేశారు అని అంచనాలుగా చెబుతారు. అంటే ఇది చాలా అరుదైన సందర్భం అన్న మాట.ఒక కులం గంపగుత్తగా ఎపుడూ ఒక పార్టీకి ఓటేయదు. కానీ ఏపీలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇలా జరుగుతోంది అని సరిపెట్టుకోవాల్సిందే అంటున్నారు. వారు ఎందుకు వేశారు అంటే వైసీపీకి తాము టార్గెట్ అయ్యామన్నది గుర్తించే అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ తానుగా చేసుకున్న తప్పులే ఉన్నాయని కూడా చెబుతారు.ఇక కమ్మ వారి దెబ్బ ఎలా ఉంటుందో తొలిసారి వైసీపీ 2024 ఎన్నికల్లో చవి చూసింది అని అంటున్నారు. దాంతో ఇన్నాళ్ళు వైసీపీ లోపలన అంతర్మథనం చెందినా కూడా సత్తెనపల్లి రెంటపాళ్ళ పర్యటనలో జగన్ నోటి వెంట వచ్చిన మాటలను చూస్తే కనుక కమ్మ వారి వైపు ఆయన సానుకూలంగా మాట్లాడారు అని అంటున్నారు.నిజానికి చూస్తే పల్నాడు ప్రాంతంలో రెడ్డి సామాజిక వర్గం ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. రాజకీయంగా వారే ముందుండి అన్నీ నడుపుతారు. అలాంటి మరో బలమైన సామాజిక వర్గం ఆధిపత్యం ఉన్న ప్రాంతానికి జగన్ వెళ్ళి అక్కడ కమ్మల గురించి జగన్ మాట్లాడడమే రాజకీయ విశేషంగా చూస్తున్నారు.ఇది ఒక విధంగా చెప్పాలీ అంటే పక్కా రాజకీయ వ్యూహంగానే అంతా అంటున్నారు. తమ పార్టీకి చెందిన కమ్మ వారిని ఎందుకు వేధిస్తున్నారు అని జగన్ సూటిగానే చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆ విధంగా ఆయన కమ్మ సామాజిక వర్గం వైపు సాఫ్ట్ కార్నర్ తీసుకున్నట్లుగా తన వైఖరిని తేటతెల్లం చేశారు అని అంటున్నారు. ఇలా సడెన్ గా జగన్ నోటి నుంచి ఒక బలమైన సామాజిక వర్గానికి అనుకూలంగా మద్దతుగా వ్యాఖ్యలు రావడం మీద చర్చ సాగుతోంది.అసలు జగన్ ఎందుకు ఈ విధంగా మాట్లాడాల్సి వచ్చిందో ఆయన వ్యాఖ్యల వెనక అర్థమేంటి అన్నది ఎవరికీ అర్థం కావడం లేదు అని అంటున్నారు. ఇక చూస్తే కనుక తాను అధికారంలో ఉన్నపుడు కమ్మ వారిని దగ్గరకు రానీయకుండా జగన్ వ్యవహరించారు అని టీడీపీ కూటమి నేతలు అంటున్నారు. కమ్మ సామాజిక వర్గం మీద కక్ష కట్టినట్లుగా ఆనాడు వైసీపీ ఏలుబడిలో వ్యవహరించారు అని కూడా గుర్తు చేస్తున్నారు.అలాంటిది ఇపుడు వారి మీద ప్రేమ ఎక్కువ అయినట్లుగా జగన్ తాజా కామెంట్స్ ఉన్నాయని ఎకసెక్కమాడుతున్నారు. అయితే ఏపీ పాలిటిక్స్ లో కమ్మ వారి పవర్ ఏమిటి అన్నది జగన్ కి 2024 ఎన్నికల తరువాత తెలిసి వచ్చిందని అంటున్నారు. ఏపీలో ప్రధానమైన సామాజిక వర్గంలో పెట్టుకుంటే రాజకీయంగా ఎంతటి ఇబ్బందులు వస్తాయో కూడా ఆయనకు బాగా అర్థం అయిన మీదటనే ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉంటారని అంటున్నారు.మరి ముందు ముందు జగన్ తన పార్టీ పరంగా ఆ సామాజిక వర్గానికి ఇచ్చే ప్రాధాన్యతను బట్టి మాత్రమే వైసీపీ స్టాండ్ ఏమిటి చూడాలని అంటున్నారు. ఏది ఏమైనా జగన్ చేసిన ఈ వ్యాఖ్యల వెనక ఎన్నో అర్థాలు పరమార్థాలు వ్యూహాలు ఉన్నాయని అంటున్నారు.

# జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు...




న్యూఢిల్లీ,జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

# కవిత బీఆర్ఎస్ నుంచి అవుట్ ?



హైదరాబాద్,తెలంగాణా ఉద్యమ కర్త బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముద్దుల తనయ కవిత ఆ పార్టీ నుంచి పూర్తిగా అవుట్ అయ్యారా అంటే జరుగుతున్న పరిణామాలు అవును అనే అంటున్నాయి. ఆమె వ్యూహాత్మకంగా చేసిందో లేక ఆమె పొరపాటుగా చేసిందో తెలియదు కానీ ఏకంగా కేసీఆర్ నే టార్గెట్ చేసే విధంగా బహిరంగమైనపోయింది. లేఖల ద్వారా మీడియా ద్వారా ఆమె కేసీఆర్ నే ప్రశ్నించినట్లుగా ఆమె వ్యవహారశైలి ఉంది అని అంటున్నారు. కేసీఆర్ ని దేవుడు అని అంటూనే ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని అనడం ద్వారా కవిత బీఆర్ఎస్ లో లోపల ఏమి జరుగుతోందో చెప్పకనే చెప్పేశారు అని అంటున్నారు. ఒక విధంగా ఇది కేసీఆర్ కే ఇబ్బంది కలిగించేలా ఉంది అని అంటున్నారు.దాంతో కేసీఆర్ కుమార్తె పట్ల ఆగ్రహంగా ఉన్నారని కూడా చెప్పుకుంటూ వచ్చారు. ఆయన ఆమెతో మాట్లాడటానికి కూడా ఇష్టపడటం లేదని ప్రచారమూ సాగింది. ఆ విషయం అలా ఉంచితే ఏపీలో వైఎస్ షర్మిల మాదిరిగానే తెలంగాణాలో కవిత పోరాటం కూడా ఒంటరి బాట పట్టనుందా అని అంటున్నారు. షర్మిల విషయానికి వస్తే వాళ్ళ నాన్న వైఎస్సార్ జీవించి ఉన్నపుడు బాగా చూసుకున్నారు జగన్ కూడా అంతే బాగా చూసుకున్నారు.వైఎస్సార్ మరణానంతరం జగన్ షర్మిల మధ్య విభేదాలు వచ్చాయని చెబుతారు. అయితే తెలంగాణాలో కేసు వేరు. ఇక్కడ కవితకు వాళ్ళ నాన్న కేసీఆర్ ఉన్నపుడు అది కూడా ఆయన బీఆర్ఎస్ అధినేతగా కొనసాగుతున్నపుడే విభేదాలు రావడమే విస్మయం కలిగిస్తోంది అని అంటున్నారు. ఒక విధంగా ఆదరణ ఆమెకు కరవు అయిందని అంటున్నారు.ప్రస్తుతానికి చూస్తే కేసీఆర్ కి కవిత మీద పీకల దాకా కోపం ఉంది అని అంటున్నారు. కవిత తెలిసో తెలియకో బీఆర్ఎస్ మీద చేసిన కామెంట్స్ ఆ పార్టీకి ఎంతో తీవ్రంగా నష్టాన్ని కలిగించాయని అంటున్నారు. అంతే కాదు ఒక్కసారిగా బీఆర్ఎస్ ఊపుని తగ్గించి రేసులో వెనక్కి నెట్టేశాయని కూడా టాక్ ఉంది.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రోజు ఉన్నా కూడా కాంగ్రెస్ కి గ్రాఫ్ తగ్గిపోతోంది అని ఇక వచ్చేది బీఆర్ఎస్ అన్న చర్చ మొదలైన సందర్భంలో ఒక్కసారిగా కవిత లేఖ బయటకు రావడం ఆ మీదట ఆమె మీడియా ముందు చేసిన కామెంట్స్ అన్నీ కలసి బీఆర్ఎస్ ఊపుని తగ్గించేశాయని అంటున్నారు. ఇలా కవిత చేసిన ఈ పొరపాటు వల్లనే బీఆర్ఎస్ కి కోలుకోలేని విధంగా భారీ డామేజ్ అయితే జరిగింది అని అంటున్నారు.కవిత మామూలు వ్యక్తి కాదు, ఆమె ఎమ్మెల్సీగా ఉన్నా అంతకు మించి కేసీఆర్ కుమార్తె. అందుకే ఆమె ఏ చిన్న మాట మాట్లాడినా అంతటి విలువ వచ్చేది. అలా కవిత చేసిన కామెంట్స్ తో ఇపుడు అధికార కాంగ్రెస్ కి ఎక్కడ లేని బలం వచ్చేసింది. అలాగే బీజేపీ కూడా ఈ పరిణామాలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. దాంతో ఈ రెండు పార్టీలు కలసి బీఆర్ఎస్ తో చెడుగుడు ఆడుకుంటున్నాయని అంటున్నారు.ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో కవిత తరువాత సర్దుకున్నా జరగాల్సిన పొలిటికల్ డ్యామేజ్ అయితే జరిగిపోయింది. దాంతో మొన్న కవిత కేసీఆర్ ఇంటికి వెళ్ళినా కూడా తండ్రిగా కూడా కేసీఆర్ ఆమె మీద దయతలచి కనీసంగా పలకరించలేదు అని ప్రచారం సాగుతోంది. దీనికి సంబంధించి ఒక వీడియో కూడా బయటకు వచ్చింది. లిఫ్ట్ దగ్గర కవిత ఉన్నా కూడా కేసీఆర్ ఆమె వైపు తిరిగి ముఖం కూడా చూడలేదు అని గుర్తు చేస్తున్నారు.దాంతో కవితకు మొత్తం మ్యాటర్ అర్థం అయిపోయింది అని అంటున్నారు. దాంతో ఆమె జాగృతి అని ఒక జెండా పట్టుకుని దాని ద్వారానే పెద్ద పెద్ద స్టేట్మెంట్స్ ఇస్తూ వస్తున్నారు. ఆమెని బీఆర్ఎస్ నాయకురాలిగా అయితే ఇపుడు ఎవరూ గుర్తించడం లేదు అని అంటున్నారు. ఆమె సోషల్ మీడియా ద్వారా ఫోకస్ కావాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా పెద్దగా ఫలించడం లేదు అని అంటున్నారు.అయితే ఆమె కేవలం కేసీఆర్ కుమార్తె కాబట్టే నిజామాబాద్ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తరువాత రెండవ మారు ఓటమి చెందినా ఎమ్మెల్సీ అయ్యారు. పార్టీలో కీలకం అయ్యారు అని అంటున్నారు. రాజకీయంగా అనుభవం కానీ విషయ జ్ఞానం కానీ ఆమెకు పెద్దగా లేవని కూడా అంటున్నారు.ఇక చూస్తే కవితకు బీఆర్ఎస్ కి మధ్య బంధం ఎపుడో కట్ అయింది. అయితే అధికారికంగా ఆమెను పార్టీ నుంచి బయటకు పంపే కార్యక్రమమే మిగిలి ఉందని అంటున్నారు. అయితే కవిత తన అన్న కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయనకు మద్దతుగా మాట్లాడుతున్నారు. అలాగే కాంగ్రెస్ మీద గట్టిగా విమర్శలు చేస్తున్నారు. ఇలా ఆమె డ్యామేజ్ కంట్రోల్ కి ప్రయత్నం చేస్తున్నా కేసీఆర్ అయితే కరుణించడం లేదని అంటున్నారు. దాంతో ఆమె బీఆర్ఎస్ నుంచి అవుట్ అన్నదే పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.

# కాళేశ్వరం కేసీఆర్ కట్టింది కాదు : ఈటల యూటర్న్?



హైదరాబాద్,బీజేపీనాయకుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ యూటర్న్తీసుకున్నారా? కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణకు సంబంధించి ఆయన కేసీఆర్‌కు దాదాపు క్లీన్ చిట్ ఇచ్చేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారాయి. తాజాగా మీడియా ముందుకు వచ్చిన ఈటల.. కాళేశ్వరం ప్రాజెక్టు అసలు కేసీఆర్ కట్టింది కాదని.. అసలు దానిని ప్రత్యేక ప్రాజెక్టుగా కూడా చూడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలకులు కట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులకు రీడిజైన్ చేసి కాళేశ్వరాన్ని నిర్మించినట్టు తెలిపారు.దీనిపై అసలు కమిషన్ విచారణ కూడా.. సరిగా జరగడం లేదని ఈటల వ్యాఖ్యానించారు. ఇది కాళేశ్వరం కమిషన్ కాదని.. కాంగ్రెస్ కమిషన్ లాగానే ఉందని ఎద్దేవా చేశారు. దీనిని తాను వ్యతిరేకిస్తున్నట్టు చెప్పా రు. కాళేశ్వరం అవకతవకలపై నిష్పాక్షిక విచారణ జరగాలనేదే బీజేపీ మాటగా ఆయన వ్యాఖ్యానించారు. అయితే.. విచారణ అలా జరగడం లేదని చెప్పారు. ఎక్కడికక్కడ లొసుగులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ క్రమంలో ఈ విచారణను సీబీఐకి అప్పగించాలని ఈటల డిమాండ్ చేశారు.ఇక, తనపై కొందరు లేని పోని విమర్శలు చేస్తున్నారని ఈటల రాజేందర్ కాంగ్రెస్ నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తనపై చేస్తున్న ఆరోపణలను దమ్ముధైర్యం ఉంటే నిరూపించాలని డిమాండ్ చేశారు. నిరూపిస్తే.. తాను రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకొంటానని చెప్పారు. "కాళేశ్వరం మీకు కలిసి వచ్చింది. నాపై ఆరోపణలు చేస్తున్నారు.కానీ, వీటిని నిరూపించాలి. అలా చేస్తే.. నేను పదవినే కాదు.. రాజకీయాలను కూడా వదులుకుంటా" అని ఈటల అన్నారు. గతంలో కాళేశ్వరం కట్టినప్పుడు కేబినెట్ అప్రూవల్ తీసుకున్నారని చెప్పారు.

# సద్దాం కోసం ఇజ్రాయెల్ ఆపరేషన్ బ్రాంబుల్ బుష్...



టెహ్రాన్:ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య సుమారు వారం రోజులుగా జరుగుతున్న భీకర యుద్ధంతో పశ్చిమాసియా మళ్లీ రగులుతోన్న సంగతి తెలిసిందే. రోజు రోజుకీ యుద్ధం తీవ్ర మవుతోంది. మరోవైపు హాస్పటల్స్, జనావాసాలపై ఇరాన్ దాడులు చేస్తోందని.. ఇది యుద్ధ నేరమని.. దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్ వార్నింగ్ ఇస్తోంది. ఈ సమయంలో సద్దాం ను గుర్తు చేసింది.ఇందులో భాగంగా... ఇరాక్ నియంత సద్దాం హుస్సేన్ కు ఎలాంటి పరిస్థితి ఎదురైందో ఇరాన్ పాలకులు గుర్తుంచుకోవాలని ఇటీవల ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ హెచ్చరించారు. దీంతో... గతంలో ఇజ్రాయెల్ ను తీవ్ర ఇబ్బంది పెట్టిన సద్దాం హుస్సేన్ లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఓ ఆపరేషన్ తెరపైకి వచ్చింది. తాజాగా ఆ ఆపరేషన్ ను గుర్తుకు తెస్తున్నారు పరిశీలకులు.అవును... సద్దాం పాలనలో ఇరాక్ పలుమార్లు ఇజ్రాయెల్ పై క్షిపణి ప్రయోగాలు చేసింది. దీంతో... 1991 గల్ఫ్ యుద్ధం తర్వాత సద్దాం హుస్సేన్ ను ఇజ్రాయెల్ తమ దేశానికి పెనుముప్పుగా పరిగణించింది. వెంటనే ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ రంగంలోకి దిగింది. భారీ విధ్వంసం కోసం ఆయన ఆయుధాలను అభివృద్ధి చేస్తున్నారని గుర్తించింది.వెంటనే... ఈ కీలక ఇజ్రాయెల్ మిలిటరీకి చేరవేసింది. దీంతో సద్దాం హుస్సేన్ ను ఎలాగైనా తొలగించాలని ఇజ్రాయెల్ ఫిక్సయ్యింది. అందుకు వసరమైన ప్రణాళికలు మొదలుపెట్టింది. దీనికి "ఆపరేషన్ బ్రాంబుల్ బుష్" అని పేరు పెట్టింది. ఇజ్రాయెల్ అత్యంత కీలకమైన కమాండో యూనిట్ అయిన 'సయెరెట్ మట్కల్' నేతృత్వంలో దీన్ని చేపట్టాలని నిర్ణయించారు.ఈ క్రమంలో... ఈ అత్యంత కీలకమైన ఆపరేషన్ లో ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు 1992 నవంబరు 5న 'సయెరెట్ మట్కల్' టీమ్.. లైవ్ ఫైర్ రిహార్సల్స్ చేపట్టింది. దీనికోసం నెగెవ్ ఎడారి ప్రాంతాన్ని ఎంచుకుంది. అయితే.. రిహార్సల్స్ సమయంలో పొరపాటు కారణంగా ఓ కమాండో పేల్చిన క్షిపణి సొంత సైనికుల ప్రాణాలు తీసింది.దీంతో.. ఐదుగురు సైనికులు మృతిచెందగా.. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దెబ్బతో "ఆపరేషన్ బ్రాంబుల్ బుష్"ను ఇజ్రాయెల్ రద్దు చేసింది. అయితే... కమాండోల మృతిని మాత్రం కొన్నేళ్ల పాటు ఇజ్రాయెల్ బయటకు వెల్లడించలేదు. ఇదే సమయంలో ఆపరేషన్ వివరాలను అత్యంత గోప్యంగా ఉంచింది. ఆ తర్వాత ఇది బహిర్గతమవడంతో అంతర్గత దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటన జరిగిన దాదాపు పదేళ్ల తర్వాత 2003లో ఓ అండర్ గ్రౌండ్ లో తలదాచుకున్న సద్దాం హుస్సేన్ ను అమెరికా దళాలు సజీవంగా పట్టుకున్నాయి. అనంతరం ఆయనపై పలు నేరాలకు సంబంధించి కేసులు నమోదు చేశాయి! ఆ కేసుల విచారణలో అతడు దోషిగా తేలడంతో డిసెంబర్ 30 – 2006లో ఉరిశిక్ష అమలు చేశారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయండి

వరంగల్,ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయకులను చంపుతోందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆరోపించారు. ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేయాలని కోరారు. ఓ బీసీ ఉద్యమకారుడిని ఎన్‌కౌంటర్ చేయడం బాధాకరమని అన్నారు.

ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయాలని ఆందోళనలు చేస్తామంటే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. గురువారం వరంగల్ జిల్లాలోని పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఉన్నంత వరకు కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీసీ నాయకుడిని అయినందుకే తనపై కక్షగట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో త్వరలోనే కొండా సుస్మిత పటేల్ రంగ ప్రవేశం చేస్తారని తెలిపారు. కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని కొంతమంది ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదని స్పష్టం చేశారు. తమ వెంట సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఉన్నారని కొండా మురళి పేర్కొన్నారు.

# తెలంగాణాతో గొడవలు...బాబు సంచలన కామెంట్స్!

హైదరాబాద్,ఉమ్మడి ఏపీ విడిపోయాక ఏపీకి మాత్రమే సీఎం గా ఉన్న చంద్రబాబుకు ఒక స్పెషాలిటీ ఉంది. ఆయన ఒక్కరే రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఉన్న యునైటెడ్ ఏపీకి సీఎం గా తొమ్మిదేళ్ళ పాటు పనిచేశారు. అంటే బాబు తెలంగాణాకు కూడా సీఎం గా ఉన్నారు అన్న మాట. మరి అలాంటిది బాబు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేరు. అంతే కాదు ఆయన తన పార్టీని జాతీయ పార్టీగా ప్రకటించి ఉన్నారు.దాంతో బాబుకు తెలంగాణాతో వివాదాలు కానీ విభేదాలు కానీ అసలు కోరుకోరు. ఇది చాలా క్లియర్. అలాంటిది తెలంగాణాలో ఉన్న స్థానిక రాజకీయం మూలంగా ఏపీ మీద అక్కడ వారు విమర్శలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే సూటిగానే బాబుని ప్రశ్నించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో ఏపీ వైఖరిని తప్పు పట్టారు.కేంద్రం వద్ద బాబుకు పలుకుబడి ఉంటే ఉండొచ్చు కానీ బనకచర్ల ప్రాజెక్ట్ అన్నది ఎప్పటికీ పూర్తి కాదు అని కూడా ప్రకటించారు. రెండు రాష్ట్రాల మధ్య గ్యాప్ పెంచుకోవద్దు అని కూడా సూచించారు. ఇలా సీఎం హోదాలో రేవంత్ రెడ్డి ఇంత స్ట్రాంగ్ గా మాట్లాడింది ఎపుడూ లేదు దాంతో చంద్రబాబు కూడా మీడియా ముందుకు రావాల్సి వచ్చింది.ఆయన మాట్లాడుతూ తెలంగాణా విషయంలో తన ఆలోచనలను చెప్పేశారు. తెలంగాణా రాష్ట్రం వారితో గొడవ పడే ఉద్దేశ్యం తనకు ఎప్పుడూ లేదని అన్నారు. తనకు తెలంగాణా వారితో పోరాటం చేయడం అన్నది కూడా ఆలోచనలో లేదని అన్నారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో ఏపీతో పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పిన దానికి ఆయన ఈ విధంగా రియాక్ట్ అయ్యారు.మరో వైపు చూస్తే కనుక తెలంగాణా వారు ఎన్ని ప్రాజెక్టులు కట్టుకుంటారో కట్టుకోవచ్చు తాను అడ్డుపడేది లేదని కూడా బాబు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ని తెలంగాణలో వారు కడితే తాము అడ్డుపడి ఆపామా అని బాబు ప్రశ్నించారు. తాము పోరాటం ఎవరితో చేయమని బాబు గట్టిగా చెప్పారు.పైన ఉన్న వారు నీరు వాడుకోకపోతే అవి దిగువకు వస్తాయని బాబు చెప్పారు. గోదావరిలో మిగులు జలాలనే తాము వాడుకుంటామని బాబు అన్నారు. ఈ విషయంలో ఎవరికీ ఏ విధమైన నష్టం



బనకచర్ల ప్రాజెక్ట్ కట్టడం వల్ల వచ్చేది ఏమీ ఉండదని బాబు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పెద్ద మనిషి తరహాలో బాబు కొన్ని ప్రతిపాదనలు చేశారు. సముద్రంలో వృధాగా పోయే నీటిని వాడుకోవాల్సి ఉందని అన్నారు. ఈ విషయంలో అవసరం అయితే ఏపీ తెలంగాణా ప్రభుత్వాల పెద్దలు కూర్చుని మాట్లాడుకుందామని బాబు సూచించారు. అంతే కాదు ఎవరి నీరు వారిదే అన్నారు. ఈ విషయంలో గొడవలు అనవసరమని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ని తాను అభివృద్ధి చేశాను అన్నారు. దాని వల్లనే ఈ రోజున తెలంగాణాకు ఆదాయం ఎక్కువగా వస్తోంది అన్నారు. ఏది అభివృద్ధి చేసినా ప్రజల కోసమే అని అన్నారు. గొడవల వల్ల ఎవరికీ ఉపయోగం లేదని బాబు చెప్పారు. కూర్చుని మాట్లాడుకోవడం వల్లనే ఫలితం ఉంటుందని ఆయన చెప్పారు.ఉమ్మడి ఏపీలో సాగు నీటి ప్రాజెక్టులను తానే ప్రారంభించాను అని బాబు గుర్తు చేశారు. మొత్తానికి గొడవల కంటే చర్చల వల్లనే లాభం అని బాబు అంటున్నారు. అయితే తెలంగాణా నుంచి మాత్రం తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం వ్యూహాలు ప్రణాళికలు స్పష్టంగా ఉన్నాయని చెబుతున్నారు. దాంతో బనకచర్ల విషయంలో ఏమి జరుగుతుంది అన్నది తేలాల్సి ఉంది.

Printed, Published & Owned by **MEDE SHANTHI KUMAR**, Printed at **SPOORTHI PRINTERS**, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001, Published From **SPOORTHI PUBLICATIONS**, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001 Editor: **MEDE SHANTHI KUMAR.**